ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
ఆదివారం 10 నవంబరు 2024



బీరప్ప పండగ సందర్భంగా ఎల్లమ్మ కథ చెబుతున్న కళాకారులు(ఫైల్)

పాశ్చాత్య సంస్కృతి విస్తరిస్తున్న ఈ రోజుల్లోనూ ఒగ్గు కథలకు ఏ మాత్రం ఆదరణ తగ్గలేదు. ఒగ్గు కథ చెబుతున్నారని తెలిస్తే చాలు జనం తండోపతండాలుగా వచ్చి ఆసక్తిగా వింటారు. శుభ, అశుభ కార్యాలలోనూ ఒగ్గు కథలను చెప్పిస్తుంటారు. ఈ కథలను వినేందుకు మారుమూల గ్రామాల జనంతో పాటు నగర వాసులు కూడా ఆసక్తి కనబరుస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో చాలా గ్రామాలలో ఒగ్గు కళాకారులు కథలు చెబుతూ తమకున్న ఎకరం, అర ఎకరం భూమిలో సాగు చేసుకుంటూ జీవితాన్ని సాగిస్తున్నారు.

డిల్లెం.. బల్లెం


వన్నె తగ్గని ఒగ్గుకథ

- పాశ్చాత్య సంస్కృతిలోనూ తగ్గని ప్రాచుర్యం
- కళాకారులకు మాత్రం ఆదరణ కరువు
- వారం పాటు మల్లన్న, బీరప్ప పండగలు
- కథలు చెబుతూ జీవనం సాగిస్తున్న ఒగ్గు కళాకారులు

Sunday Special

యాచారం నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కాలక్షేపం కోసం నేటికీ చాలా మంది ఒగ్గుకథలు వింటూ ఆనందాన్ని పొందుతున్నారనడంలో అనుమానం లేదు. ఒగ్గు, డోలు, జగ్గు(ఢమరుకం) శివుని ప్రతిరూపాలుగా అభివర్ణిస్తారు. తెలంగాణ రాష్ట్ర చరిత్ర, సంస్కృతిని చాటి చెప్పేవిధంగా ఒగ్గు కథలు చెబుతారు. ఆ కళాకారులు చేసే కత్తుల విన్యాసాలు ఎంతోగానో ఆకట్టుకుంటాయి. మాంధాత, బీరప్ప, మల్లన్న, రేణుకా ఎల్లమ్మ కథలు ఎక్కువగా చెబుతుంటారు. మల్లన్న కథలో బండ రాళ్లు ఉన్న భూమిని దున్ని పంటలు సాగు చేయగా అన్నలే ధాన్యం చోరీ చేస్తున్న విధానం చెబుతున్నప్పుడు, ఎల్లమ్మ కథలో తండ్రి జాడ చెప్పమని ఎల్లమ్మను ఆమె కుమారుడు పరుశురాముడు తల్లిని అగ్నిగుండంలో వేయడం, చెల్లెలు సిరియాళ గౌరమ్మను

మిగతా 7వ పేజీలో...



35 ఏళ్లక్రితం బీరప్ప పండగ సమయంలో ఒగ్గుకథ చెబుతున్న జమ్ము మల్లారి



మాట్లాడుతున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్పెషల్ ఆఫీసర్ దివ్య

బాధ్యతగా సర్వే చేపట్టాలి

- ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ దివ్య

రంగారెడ్డి అర్బన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అంకిత భావంతో పూర్తి చేయాలని సెర్ప్ సీఈవో, ప్రజావాణి నోడల్ అధికారి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ డి.దివ్య అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియపై కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే ప్రక్రియలు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు సర్వేపై ప్రజలకు ఏమైనా సందేహాలుంటే తక్షణమే నివృత్తి చేయాలన్నారు. సర్వే నిర్వహించే ప్రాంతంలో ముందు రోజే ఆయా కుటుంబాలకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి శ్రీలత, సీపీవో సౌమ్య, మెప్మా పీడీ మల్లీశ్వరి, డీపీవో సురేష్ మోహన్, డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్, డీఏవో నర్సింహరావు పాల్గొన్నారు.

తుక్కుగూడలో ఇంటింటి సర్వే పరిశీలన

తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ డి.దివ్య పరిశీలించారు. సర్వేలో రెండు కుటుంబాల వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను నిర్వహిస్తున్నామని, విధులలో ఎలాంటి అలసత్వం చూపొద్దని ఎన్యూమరేటర్లకు ఆదేశించారు. ఆమె వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, సీపీవో సౌమ్య, మెప్మా పీడీ మల్లీశ్వరి, తుక్కుగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ హేమలత, కమిషనర్ శ్రీవాణి పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుడి కల్యాణం

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రవణ నక్షత్రాన్ని పురష్కరించుకుని ఆలయం ప్రధాన పూజారి శ్రీనివాసచార్యుల నేతృత్వంలో ఈ వేడుకను జరిపించారు. అనంతరం స్వామివారి శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు వగ్గు శ్రీనివాస్, కిషోర్, వేముల బాల్‌రాజ్, కానుగు రాంభూపాల్, మధు, దుగ్గు శేఖర్ పాల్గొన్నారు.



వేంకటేశ్వర స్వామి శోభాయాత్ర

ఫార్మాసిటీ రద్దుకు మలి ఉద్యమం

ప్రభుత్వంపై పోరుకు సిద్ధమైన యాచారం మండల రైతులు

35 మందితో కొత్తగా ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ 8



మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే డయల్ 100కి కాల్ చేయాలి

చేవెళ్ల షీ టీమ్ పీసీవో రేష్మ 7



కాంగ్రెస్ హామీలను నిలబెట్టుకోవాలి

రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలి

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య 7



ఆలయంలో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం



జూకల్‌లో ఆలయంపై దుండగుల దాడి

గుడిలోకి చొరబడిన పదిమంది వ్యక్తులు

- అమ్మవారి కళ్లు, దుస్తుల తొలగింపునకు యత్నం
- గ్రామస్తులు వెంబడించడంతో పరార్
- ఒకరు చిక్కడంతో చితకబాదిన గ్రామస్తులు
- పోలీసుల అదుపులో నిందితుడు

శంషాబాద్ రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : శంషాబాద్ మండలంలోని ఆలయాలపై వరుసగా జరుగుతున్న దాడులు తీవ్ర కలకలం రేపుతోంది. శనివారం కూడా మండల పరిధిలోని జూకల్ గ్రామ సమీపంలో ఉన్న సోమయ్య చౌడమ్మ దేవాలయంలో గుర్తు తెలియని పదిమంది దుండగులు చొరబడి అమ్మవారి కళ్లు, దుస్తులను తొలగించేందుకు యత్నించారు. గ్రామస్తులు గమనించి వారిని వెంబడించారు. తొమ్మిది మంది పరార్ కాగా, ఒకరు గ్రామస్తులకు చిక్కాడు. అతన్ని చితకబాది ఆలయంలో బంధించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆలయంలో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుంటుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రత్యేక బలగాలను రప్పించి నిందితుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించేందుకు యత్నించగా గ్రామస్తులు పోలీసు వాహనాలపై దాడులు చేశారు. దీంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. ఘటన స్థలానికి డీసీపీ రాజేష్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ నరేందర్‌రెడ్డి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి సర్దిచెప్పారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. చివరకు నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘటన స్థలంలో క్లూస్ టీంలు ఆధారాలు సేకరిస్తున్నాయి. నాలుగు రోజుల వ్యవధిలో ఎయిర్‌పోర్టు కాలనీలో హనుమాన్ దేవాలయంలో నవవిగ్రహాల ధ్వంసం, సిద్ధాంతి కట్టమైసమ్మ ఆలయం ఎదుట ఉన్న త్రిశూలం ధ్వంసం, జూకల్‌లో చౌడమ్మ ఆలయంపై వరుస దాడులు జరగడంతో పోలీసులను కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. అయితే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీసీపీ రాజేష్ తెలిపారు.

సమతామూర్తి స్ఫూర్తి కేంద్రానికి హర్యానా గవర్నర్

శంషాబాద్ రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : శంషాబాద్ ముచ్చింతల్‌లో ఉన్న సమతామూర్తి స్ఫూర్తి కేంద్రాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం సందర్శించారు. వేదపండితులు గవర్నర్‌కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వర్ణ విగ్రహానికి, 108 దివ్యదేశాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన జీయర్‌స్వామి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను గవర్నర్‌కు చినజీయర్ స్వామి వివరించారు. అనంతరం దత్తాత్రేయ ప్రత్యేక కాన్వాయ్‌లో హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లారు.



హర్యానా గవర్నర్ దత్తాత్రేయను సత్కరిస్తున్న చిన జీయర్‌స్వామి

వైద్యవిద్యలో రాణించండి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): వైద్య విద్య అనేది మానవత్వ విలువలతో కూడుకుందని, క్రమశిక్షణ, పట్టుదలతో అభ్యసించి ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలుచేసి భవిష్యత్తులో రాణించాలని హైదరాబాద్ ప్రభుత్వ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.చారబుద్ధి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ యూనివర్సిటీ అల్లైడ్ సైన్సెస్, గురునానక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్స్ సంయుక్తంగా 2024-25 విద్యా సంవత్సర నూతన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సేవాభావం, సామాజిక దృక్పథంతో ముందుకుపోతూ ప్రజలకు సేవలందించినప్పుడే మంచి గుర్తింపు వస్తుందన్నారు. అల్లోపతి వైద్యం కంటే హోమియో వైద్యం ద్వారా ఎటువంటి హాని ఉండదని, చాలా తక్కువ ఖర్చుతో ఎటువంటి రోగాన్నైనా నయం చేయవచ్చన్నారు. షుగర్ వ్యాధి నిపుణుడు డా.ఆశిష్ చౌహాన్, యశోద హాస్పిటల్స్ ఫిజియోథెరపీ హెచ్‌వోడీ డా.రాకేష్‌రెడ్డి, గురునానక్ విద్యాసంస్థల వైస్‌చైర్మన్ జీ.ఎస్.కోహ్లీ, ఎండీ డా.హెచ్.ఎస్. సైనీ, రిజిస్ట్రార్ డా.టి.శ్రీనివాసులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.



బీఎల్‌వోకు సూచనలు ఇస్తున్న ఆర్డీవో శ్రీను

ఓటు నమోదుకు 28 వరకు గడువు

- కల్వకుర్తి ఆర్డీవో శ్రీను

ఆమనగల్లు , నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకోవాలని కల్వకుర్తి ఆర్డీవో శ్రీను కోరారు. జనవరి 1, 2025 నాటికి 18 ఏళ్లు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆమనగల్లు మండలానికి సంబంధించిన 37 పోలింగ్ బూత్‌ల పరిధిలో శనివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు పోలింగ్ బూత్‌ల వద్ద కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులకు దరఖాస్తులు స్వీకరించారు. ఆమనగల్లులో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ లలితతో కలిసి ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలకు సూచనలు చేశారు. కొత్త ఓటర్ల నమోదుకు ఈనెల 28వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆర్డీవో సూచించారు. జనవరి 6న తుది జాబితా విడుదల చేయనున్నట్లు వివరించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని 271 పోలింగ్ బూత్‌ల పరిధిలో శని, ఆదివారం ప్రత్యేక క్యాంపెయినింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్‌వో శివప్రసాద్, ఆర్‌ఐ చెన్నకేశవులు, రెవెన్యూ సిబ్బంది యాదయ్య, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీవో శ్రీలత

చివరి గింజ వరకూ కొంటాం

- డీఆర్‌డీవో పీడీ శ్రీలత

యాచారం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని డీఆర్‌డీవో శ్రీలత అన్నారు. శనివారం యాచారం మండలంలోని చింతపట్ల, నందివనపర్తి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులు ధాన్యాన్ని కేంద్రాలకు తరలించాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. వడ్లు కొనుగోలు చేసిన వారం రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ అవుతుందని తెలిపారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 ధరను ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. కార్యక్రమాలలో ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి రవినాథ్, ఏఈవోలు వసంత, రమేష్, సంతోష్, ఏపీఎం సుదర్శన్‌రెడ్డి, తదితరులున్నారు.

పారదర్శకంగా సర్వే చేపట్టాలి

జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

మహేశ్వరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేను అధికారులు, సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి పక్కాగా వివరాలు సేకరించాలని జెడ్పీసీఈవో కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఘట్టుపల్లి, మహేశ్వరం గ్రామాల్లో పర్యటించిన ఆయన సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. సర్వే చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శైలజ పాల్గొన్నారు.



సర్వే వివరాలను తెలుసుకుంటున్న జెడ్పీ సీఈవో

సర్వేను సక్రమంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

కీసర రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. ఆమె దమ్మాయిగూడలో శనివారం పర్యటించి, సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ ఇంటింటికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. ఏఒక్క కుటుంబ సమాచారం తప్పిపోకుండా చూడాలని ఆదేశించారు. వివరాలకు ప్రజలను ఇబ్బంది పెటొద్దన్నారు. స్వచ్ఛందంగా ఇచ్చిన సమాచారాన్ని నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగమణి, మేనేజర్ వెంకటేశం, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రభు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే తీరును మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కమిషనర్ భాస్కర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఏయే వివరాలు సేకరిస్తున్నారని ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు.



సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అదనపు కలెక్టర్ రాధిక గుప్త శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఇస్మాయిల్‌గూడలోని చెరుకు సంధ్యాబాల్‌రాజ్ ఇంటి వద్ద నిర్వహించిన సర్వేను (వివరాల నమోదును) పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కొండల్‌రెడ్డి, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు నమోదు చేయించుకోవాలి



ఓటరు నమోదును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

బొంరాస్‌పేట్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఓటరు నమోదు కోసం శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదును అర్హులు వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో 194, 195 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, గోవర్ధన్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజూ ఏరియల్ సర్వే



ఏరియల్ సర్వేను ఆసక్తిగా చూస్తున్న గ్రామస్తులు. చిత్రంలో హెలీకాప్టర్

చౌదరిగూడ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా కొందుర్గు మండలంలో రింగ్ రైల్వే నిర్మాణం కోసం చేపట్టిన ఏరియల్ సర్వే శనివారం కూడా కొనసాగింది. రేగడి చిల్కమర్రి, శివారులో రెండు నెలల క్రితం ట్రిబుల్‌ఆర్‌కు వేసిన మార్కింగ్ ఆధారంగా ఆర్వీ అసోషియేషన్ ప్రతినిధులు హెలీకాప్టర్ సహాయంతో సర్వే చేశారు. ఇందులో భాగంగా బాలనగర్ మండలం నుంచి ఏరియల్ సర్వేను ప్రారంభించి కొందుర్గు మీదుగా పరిగి వైపు ల్యాండ్ మార్కింగ్ చేశారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీటీం పీసీవో రేష్మ

షాబాద్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మహిళల భద్రతతే షీటీం లక్ష్యమని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చేవెళ్ల షీటీమ్ పీసీవో రేష్మ తెలిపారు. శనివారం షాబాద్‌లోని మాంటిస్సోరి హైస్కూల్‌లో మహిళల భద్రతపై విద్యార్థినులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలను ఎవరైనా వేధిస్తే చర్యలు తప్పవన్నారు. మహిళలు, విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలు, సైబర్‌క్రైం, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ చట్టాలు, భరోసా సెంటర్, ఆపరేషన్ స్మైల్, విద్యార్థినిలకు భద్రతపై అవగాహన కల్పించారు. కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గో ఆధారిత ఉత్పత్తులను వాడాలి



గోపూజలో పాల్గొన్న గోరక్షకులు

మహేశ్వరం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): గోఆధారిత వ్యవసాయంతో పాటు గోవు ఉత్పత్తులను ప్రతీఒక్కరు విధిగా వాడి ఆరోగ్యాలను కాపాడుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండలంలోని గట్టుపల్లి హనుమాన్ దేవాలయంలో గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ హిందూ దేవాలయాలపై దాడులు అధికమవుతున్నాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. గోవులను అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గోరక్షకులు రాజు, సిద్ధు, రాఘవేందర్, శివ, ఈశ్వర్, మహేష్, శ్రీను, రాజేష్, శ్రీశైలం, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహా పడిపూజ





పూజలో అయ్యప్ప స్వాములు

చేవెళ్ల, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని శనివారం మహా పడి పూజ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు చేయడంతోపాటు స్వామివారి 18 మెట్లకు అన్నిరకాల పూలు, పండ్లతో పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వాములు అయ్యప్ప పాటలు పాడారు. ఆలయ ప్రాంగణం స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు కిరణ్‌కుమార్, అయ్యప్ప మాలధరణ గురుస్వాములు, స్వాములు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి



ఇబ్రహీంపట్నం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఎలిమినేడు పశు వైద్యాధికారి వై.ఆనందరెడ్డి రైతులకు సూచించారు. శనివారం తుర్కగూడలో గాలికుంటు టీకాలు వేశారు. పాడిగేదెలు, ఆవుల్లో గాలికుంటు వ్యాధి సోకితే పాల దిగుబడులు గణనీయంగా తగ్గుతాయన్నారు. పశువులు చనిపోయే ప్రమాదముంటుందని, పశువుల్లో పునరుత్పత్తి సామర్థం కూడా తగ్గుతుందన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



ఆర్థికసాయం అందజేస్తున్న జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): అధైర్య పడొద్దు అండగా ఉంటామని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. పేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. శనివారం మార్చాల గ్రామంలో జైపాల్‌యాదవ్ పర్యటించారు. అనారోగ్యంతో మృతి చెందిన సాయమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి వ్యక్తిగతంగా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు విజయ్‌గౌడ్, సూర్యప్రకాశ్‌రావు, పుల్లారెడ్డి, బాలయ్య, వెంకటరెడ్డి, కృష్ణయ్య, మల్లేశ్, శ్రీశైలం, రాంరెడ్డి, లింగం, నరేశ్, నిజామోద్దీన్, తదితరులు ఉన్నారు.

గుండ్లపోచంపల్లిలో ఆగని అక్రమాలు



అనుమతులు లేకుండా నిర్మిస్తున్న గెస్ట్ హౌజ్

- అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిన వైనం
- అధికారుల ఉదాసీనత
- కోట్లలో మున్సిపాలిటీ ఆదాయానికి గండి
- ఫిర్యాదు అందేవరకూ కన్నెత్తి చూడని అధికారులు

మేడ్చల్ టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. మున్సిపల్ పరిధిలోని స్థలాలు హైరేంజ్ నోన్‌లో ఉండటంతో ఇక్కడ దశాబ్ద కాలంగా వెంచర్లు, బహుళ అంతస్తులు, గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు పెద్దఎత్తున వెలిశాయి. అక్రమ నిర్మాణాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలు ఉండటంతో ఈ వ్యవహారం నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఈవిషయమై కొందరు కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఫలితంగా కమర్షియల్, రెసిడెన్షియల్ అక్రమకట్టడాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ పరిధిలోని బాసిరగడి, జ్ఞానాపూర్, మైసమ్మగూడ, కండ్లకోయ, మునీరాబాద్, ప్రాంతాల్లో ఇప్పటికే బఫర్, ఎఫ్‌టీఎల్ జోన్‌లలో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఇటీవల మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 506, 507లోని దారనికుంట కంజర్ వేషన్, బఫర్ జోన్‌లో ఓ బడానేత ఎలాంటి అనుమతులు లేకుండా 2వేల చదరపుగజాల్లో పెద్దఎత్తున గెస్ట్‌హౌజ్ నిర్మిస్తుండగా స్థానికులు ఫిర్యాదు చేయగా మున్సిపల్ అధికారులు మాత్రం కంటి తుడుపు చర్యగా పనులను నిలిపివేశారు.



విల్లాల్లో అక్రమ నిర్మాణాలు

మున్సిపల్ పరిధిలో దాదాపు 15సంవత్సరాల కిందట గేటెడ్ కమ్యూనిటీల్లో భారీఎత్తున విల్లాలను నిర్మించారు. అవి పాతబడటంతో మున్సిపాలిటీ అనుమతులు లేకుండానే విల్లాలను కూల్చివేసి వాటి స్థానంలో కోట్ల రూపాయలు వెచ్చించి కొత్త హంగులతో భవనాలను నిర్మించుకుంటున్నారు. మరికొందరు రెనోవేషన్ పేరిట అదనపు నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపల్ పరిధిలోని పామిడోస్, నైబర్ హుడ్ విల్లాలో పెద్దఎత్తున నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లు సమాచారం. వీటి యజమానులు సంపన్నులు, రాజకీయ నాయకులు, బడా వ్యాపార వేత్తలు ఉండటంతో వీరి వద్దకు వెళ్లి నిర్మాణాలను అడ్డుకోలేని పరిస్థితిలో మున్సిపల్ అధికారులు ఉన్నారంటూ కొందరు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు కండ్లకోయ ప్రాంతంలో విద్యార్థుల హాస్టళ్ల కోసం కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా నాలుగంతస్తుల భవనాలను కట్టిన దాఖలాలు ఉన్నాయి.

అక్రమార్కులకు ఆసరాగా ట్యాక్స్ ఫిక్సేషన్

మున్సిపల్ పరిధిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన భవనాలకు వార్షిక ట్యాక్స్‌ఫిక్స్ చేసి మున్సిపల్‌కు ఆదాయం పెంచుకోవాలన్న కౌన్సిల్ ప్రతిపాదనను అక్రమ నిర్మాణాలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే గుండ్లపోచంపల్లిలో వెలసిన అక్రమ భవనాలకు అసెస్‌మెంట్ చేసి వాటికి వార్షిక ట్యాక్స్ ఫిక్స్ చేయాలని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. దీంతో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి మున్సిపల్‌కు వార్షికట్యాక్స్ చెల్లిస్తేచాలంటూ కొందరు భావించడం గమనించాల్సిన విషయం.

మా దృష్టికి వస్తే చర్యలు తప్పవు



అక్రమ నిర్మాణాలను ఉపేక్షించ బోము. తమ దృష్టికి వచ్చిన అక్రమ నిర్మాణాలను నోటీసులు ఇచ్చి నిలిపి వేశాం. అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠినచర్యలు తప్పవు.

\- ఎ.స్వామినాయక్, గుండ్లపోచంపల్లి కమిషనర్

డిల్లెం.. బల్లెం

5వ పేజీ తరువాయి

చిత్రహింసల పాలు చేసే కథనం చెబుతుంటే జనం ఎంతో ఆసక్తిగా వింటూ కన్నీరు పెట్టుకుంటారు.

వేసవి కాలంలో ప్రత్యేకంగా..

రాష్ట్రంలో అనేక కళారూపాలున్నా ఒగ్గు కథకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. నేడు గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ మల్లన్న, బీరప్ప కామరావతి, శ్రీ రేణుకా ఎల్లమ్మ, మాదాంత కథలు ఎంతో ప్రాచుర్యంలో ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా మే, జూన్, జూలై మాసాల్లో బీరప్ప పండగ, మల్లన్న పండగలు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. బీరప్ప ఉత్సవాల సందర్భంగా పౌరాణిక, చారిత్రక ఇతిహాసాలు చెబుతూ అందుకు తగ్గట్టుగా డోలు వాయిస్తూ జనాల ఆదరణ పొందడంలో ఒగ్గు కళాకారులు వారికి వారే సాటని చెప్పక తప్పదు. పల్లెల్లో జనం టీవీలకు అతుక్కు పోకుండా ఇంకా జనం ఒగ్గు కథలను ఎంతో ఆసక్తిగా వింటున్నారు. కొంత మంది యువకులు వారసత్వంగా ఒగ్గు కథ చెబుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఒగ్గు కథలు చెబుతున్నారంటే చాలు నగరంలో ఉంటున్న వారు సైతం కుటుంబ సభ్యులతో వచ్చి కథలన్నీ విని ఆ తర్వాతే ఇంటి దారి పడుతున్నారంటే అతిశయోక్తి కాదు.

వారంపాటు బీరప్ప పండగ

బీరప్పస్వామి పండగను వారం రోజుల పాటు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు. బీరప్ప కథలు మొదటి రోజు శుక్రవారం గంగలో (పెద్దబావిలో) స్వామి ఉత్సవ విగ్రహాలు దాచిపెడతారు. రెండో రోజు శనివారం స్వామి వారిని గంగనుంచి ఊరేగింపుగా తెస్తారు. ఆ రాత్రంతా ఒగ్గు కథ చెబుతారు. ఆదివారం సాయంత్రం బీరప్పస్వామి బోనాలు తెస్తారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామి కల్యాణం, అనంతరం బలి ఉంటుంది.

శ్రీశైలం మల్లన్నతో జమ్మ మల్లారి వివాహం

జమ్మ మల్లారి తన తండ్రి గుండాలు ఉన్నప్పుడే ఆమెకు వివాహం చేయాలని నిర్ణయించారు. ఆ సమయంలో ఆమె తన తండ్రి మాటను సున్నితంగా తిరస్కరించింది. తనకు శ్రీశైల మల్లికార్జున స్వామియే దైవమని ఆ స్వామిని వివాహం చేసుకుంది. ఆమె స్త్రీ అయినప్పటికీ పురుషులు ధరించినట్లుగా చిన్నప్పటి నుంచి ధోవతి కట్టుకుంటుంది. చొక్క, తలపై రుమాలు పెట్టుకుంటుంది. రకరకాల ఒగ్గు కథలు చెబుతూ తోటి కళాకారులకు కూడా ఉపాధి కల్పిస్తుంది. తన తండ్రి గుండాలు మరణిస్తే తన ఇంటి ముందే తండ్రి మృతదేహాన్ని సమాధి చేయించింది. ఆమె పురుషునిలా కనిపించినా ఒగ్గు కథలు చెబుతున్న సమయంలో స్త్రీ వేశం వేసి అందరినీ మెప్పిస్తుంటుంది. ఆమె శివసత్తిలా మారితే అంతా ఆమె చెప్పినట్లుగా నడుచుకుంటారు.



35 ఏళ్లక్రితం బీరప్ప పండగ సమయంలో ఒగ్గుకథ చెబుతున్న జమ్మ మల్లారి (ఫైల్ బ్లూకలర్ చీరలో)

పింఛన్ ఇచ్చి ఆదుకోవాలి



ఒగ్గు కళాకారులకు ప్రభుత్వం పింఛన్లు ఇవ్వాలి. 60 ఏళ్ల పైబడిన ఒగ్గు కళాకారులకు పింఛన్ ఇవ్వడం కోసం తక్షణమే చొరవ తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఒగ్గు కథలు చెప్పించడం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలి. అలాగే అందుకు తగిన పారితోషికం అందించాలి. ఇల్లు లేని పేద ఒగ్గు కళాకారులకు ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలి.

\- జమ్మ మల్లారి, ఒగ్గు కళాకారిణి, మేడిపల్లి

ఒగ్గుకథ వింటే ఒళ్లు జలదరిస్తది



ఒగ్గు కథ వింటే ఒళ్లంతా జలదరిస్తుంది. వారం రోజుల పాటు బీరప్ప పండగను ఘనంగా జరుపుకుంటాం. నేటికీ కురుమలు కులం కట్టుబాట్లకు, ఇచ్చిన మాటకు విలువ ఇస్తారు. పండగ సందర్భంగా ఇతర కులస్తులకు కూడా విందు ఇస్తాం. కులం పద్ధతిని ప్రతి ఒక్కరూ పాటిస్తారు.

\- అచ్చన జంగయ్య, గడ్డమల్లాయగూడ, మాజీ సర్పంచ్

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోవాలి



మాట్లాడుతున్న పాలమాకుల జంగయ్య

షాబాద్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శనివారం షాబాద్‌లో ముదిరాజ్ భవన్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ముఖ్యంగా రుణమాఫీని అందరికీ వర్తింపజేయాలన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టివ్వాలన్నారు. స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గ కన్వీనర్ రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య, మండల కార్యదర్శి నక్కలి జంగయ్య, నాయకులు రఘురాం, నారాయణ, మధు, రుక్కయ్య, శ్రీశైలం, నర్సయ్య, రాములు, పాండు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

తడబాటు..

- 8 పేజీలతో ఎన్యూమరేటర్ల కుస్తీ
- పలు ప్రశ్నలపై పెదవి విరిచిన జనం
- 6-7 ప్రశ్నలపై చెప్పేందుకు అనాసక్తి

తాండూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆఫీసర్ బేరర్ చేశారా? ఎన్నిటర్మలు చేశారు? నాటినేటెడ్, కార్పొరేషన్, బోర్డు, సహకార సంఘం, ప్రభుత్వేతర సంస్థలో సభ్యులు, సంఘం సభ్యులకు అయితే వివరాలు తెలపండి. మీరు భూమి కలిగి ఉన్నారా? ధరణి పాస్ బుక్ ఉంటే నెంబర్ ఇవ్వండి. మీరు ప్రస్తుతం ఏం పని చేస్తున్నారు. కుల వృత్తి ఏమిటి? గత ఐదు సంవత్సరాలు మీరు ఏమైనా రుణాలు తీసుకున్నారా? తీసుకుంటే ఏ అవసరం నిమిత్తం రుణం తీసుకున్నారు. ఎక్కడి నుంచి రుణం పొందారు? స్థిరాస్తి వివరాలు, చరాస్తి వివరాలు (వాహనాలతో సహా) చెప్పండి. ఇది.. శనివారం ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వేలో ఇంటింటికి వెళ్లిన ఎన్యుమరేటర్లు అడిగిన ప్రశ్నలు. తాండూరు సెగ్మెంట్‌లో శనివారం సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే 2024 ప్రారంభమైంది. సర్వేను పరిశీలించగా 8 పేజీల ఫార్మాట్‌తో ప్రజల వద్దకు వెళ్లిన ఎన్యుమరేటర్లను ఇవన్ని వివరాలు ఎందుకు సార్.. ఏం చేస్తారు? అంటూ ప్రశ్నించడం కనిపించింది. ప్రభుత్వం చేయని చెప్పింది.. చేస్తున్నామని కొందరు, మరికొందరు నిజమైన పేదలకు న్యాయం చేయడానికి ఉపయోగపడేలా చేయిస్తున్నారని వివరించారు.



వివరాలు సేకరిస్తున్న ఎన్యూమరేటర్

ఒక ఫారం నింపేందుకు గంట సమయం

సమగ్ర కుటుంబసర్వేలో ఒక్క ఫార్మాట్ నింపడానికి గంటకు పైగా సమయం పడుతోందని, ప్రతీ ప్రశ్నను యజమానిని అడగాల్సిందేనని ఎన్యుమరేటర్లు ఆంధ్రజ్యోతికి వివరించారు. మొదటి రోజు జరిగిన సర్వేలో రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసల, స్థిర చరాస్తి వివరాలు, నివాస గృహం యొక్క విస్తీర్ణం చెప్పినప్పుడు ఇంట్లోని గదుల సంఖ్య ఎందుకని వంటి మొదలైన ప్రశ్నలపై ప్రజలు పెదవి విరిచారు. కొందరు ఎన్యుమరేటర్లు ఈ ఫార్మెట్‌ను నింపేందుకు తడబడ్డారు. ఆలస్యంగా ప్రారంభమైన చోట స్టిక్కర్ల ప్రక్రియ తుది దశలో కొనసాగుతుంది. సర్వే సమయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు సర్వే జరుగుతున్న విధానాన్ని అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించింది.

కోడింగ్‌ను జాగ్రత్తగా నింపాలి



సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

శామీర్‌పేట/యాలాల: నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో నిర్దేశిత ప్రొఫార్మా నమోదులో కోడింగ్‌ను అత్యంత జాగ్రత్తగా నింపాలని ఎన్యూమరేటర్లను మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలో ఎన్యూమరేటర్లు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను శనివారం మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పరిశీలించి మాట్లాడారు. మొదటి రోజు కాబట్టి తప్పులు చూడాలని ఎంపీడీవో మమతాబాయిని ఆదేశించారు. కాగా వికారాబాద్ జిల్లా యాలాలలో సర్వే ఫారాలు అందించేందుకు సాంకేతిక సమస్యలు ఎదురవడంతో ఎంపీడీవో సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు సర్వేఫారాలు మధ్యాహ్నం 1గంట తర్వాత అందజేశారు. ఒక ఎన్యూమరేటర్‌కు కేవలం 16సర్వే ఫారాలు మాత్రమే అందజేశారు. అవసరమైన మాడ్యూల్స్ ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలి



సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్

ఇబ్రహీంపట్నం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కోరారు. ఈ వర్గీకరణ రాజ్యాంగ బద్ధంగా రావాలని.. మనువాద వర్గీకరణ వద్దని ఆయన అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలో జరిగిన మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జాతి నిర్మాణం, హక్కుల కోసం అన్ని వర్గాలు కలిసి పనిచేయాలేగాని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం మంచిది కాదన్నారు. హక్కుల కోసం మాలలు సంఘటితంగా ఉద్యమించాలని లేదంటే భవిష్యత్తులో మాలలకు తీవ్ర నష్టం జరుగుతుందనే విషయం గుర్తెరగాలన్నారు. రాష్ట్రంలో అన్నిరంగాల్లో మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. త్వరలోనే రాష్ట్రంలో ఓ యూనివర్సిటీకి మాల సామాజికవర్గానికి చెందిన వైస్ చాన్సలర్‌ను నియమిస్తామని కూడా హామీ ఇచ్చినట్లు వివేక్ తెలిపారు. బుద్ధవనం ఓఎస్డీ మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ మోదీ దళిత వ్యతిరేకి అని, మాల, మాదిగలను విడగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారంటూ ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో మాలలు సంఘటితం కావాల్సిన అవసరముందన్నారు. మాలల ఐక్యవేదిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ లకుమల్ల మారయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమతా సైనిక్‌దళ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దిగంబర్ కామ్లే, ప్రజా గాయకుడు రెంజర్ల రాజేష్, మాల మహానాడు నాయకుడు చెన్నయ్య, కార్డియాలజిస్ట్ డా.ఎం.ఎస్. గోపీనాథళ్, మాల మహానాడు ఐక్య వేదిక కో-కన్వీనర్లు హనుమండ్ల కిష్టయ్య, డా.అబ్బయ్య, భర్తాకి జగన్, వై.శ్రవణ్‌కుమార్, ఈగల రాములు, ఆవుల మల్లేష్, చిలుకల బుగ్గరాములు, బండి విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలి



మేడ్చల్ టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సెల్‌ఫోన్లు పక్కనపెట్టి ఫిజికల్ గేమ్స్‌పై ఆసక్తి కనబరచాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ సన్‌ఫ్లవర్ వేదిక్ పాఠశాలలో శనివారం నిర్వహించిన 68వ, వార్షిక రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, ఫుట్‌బాల్ వంటి క్రీడలపై దృష్టిసారించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 300మంది క్రీడాకారులు ఈటోర్నమెంట్‌లో పాల్గొనడం ప్రశంసనీయమన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, టోర్నమెంట్ హోస్ట్ డైరెక్టర్ సరిత కుమారి, ప్రిన్సిపాల్ కల్పన పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

శామీర్‌పేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మేడ్చల్ జిల్లా విద్యాధికారి(డీఈవో) విజయకుమారి అన్నారు. శామీర్‌పేట మండలం తూంకుంటలోని శ్రీవిజ్ఞాన భారతి పాఠశాలలో శనివారం 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) రాష్ట్రస్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్-2024-25లో భాగంగా మూడు రోజుల పాటు చెస్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆమె ఎంఈవో వసంతకుమారి, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య, పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు గోనె హనుమంతరెడ్డిలతో కలసి చెస్ ఆడి క్రీడాపోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కిష్టయ్య, సత్తిరెడ్డి, గోనె కవిత, మురళీకృష్ణ, ప్రభాకర్, జంగారెడ్డి, హెచ్‌ఎం గోనె సంగీత, వైస్ ప్రిన్సిపాల్ వంశీగౌడ్ పాల్గొన్నారు.



నియామకపత్రం అందిస్తున్న శ్రీనివాస్

బీఎస్పీ మండలాధ్యక్షుడిగా జగన్

కేశంపేట, నవంబరు 9(ఆంధ్రజ్యోతి) బీఎస్పీ కేశంపేట మండలాధ్యక్షుడిగా ఇప్పలపల్లికి చెందిన అబ్బి జగన్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జగన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సొంటే శ్రీనివాస్ నియమాకపత్రం అందించారు. జిల్లా ఇన్‌చార్జి దొడ్డి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు అబ్రహం లింకన్, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రాంప్రసాద్ గౌడ్, కుమార్, మహేందర్, శరత్, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కమ్మసేవా సమితి వన భోజనోత్సవం

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ కమ్మసేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నేడు(ఆదివారం) ఉదయం 9.00 గంటల నుంచి వన భోజనోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు పాతూరి వెంకటరావు తెలిపారు. ఎంపీ శేషయ్యనగర్‌లోని ఎంపీ శేషయ్య నాగరత్నమ్మ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించే వనభోజనోత్సవానికి కమ్మసేవా సమితి సభ్యులందరు కుటుంబసభ్యులతో కలిసి రావాలని కోరారు.

ఫార్మాసిటీ రద్దుకు మలి ఉద్యమం

- ప్రభుత్వంపై పోరుకు సిద్ధమైన యాచారం మండల రైతులు
- 35 మందితో కొత్తగా ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ



ఫార్మాసిటీకి సేకరించిన భూముల్లో వేసిన రోడ్డు

యాచారం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీ రద్దు కోసం యాచారం మండల రైతులు మరోమారు ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. ఈమేరకు మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాలకు చెందిన 35 మంది రైతులతో కలిసి కొత్తగా ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఏర్పాటు చేశారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఫార్మాసిటీ రద్దుకు రాజకీయాలకతీతంగా పోరాటం చేయాలని కమిటీ నిర్ణయించింది. ఫార్మాసిటీ రద్దు కోసం నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయడం తప్పడం లేదని కమిటీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఎంత నిర్బంధం విధించినా ఫార్మాసిటీ రద్దుకోసం ఉద్యమం చేయాలని.. అందుకు రైతుల మద్దతు కూడగట్టుకోవాలని ఉద్యమ కమిటీ నాయకులు బర్ల మల్లేష్, దేవోజీ, మల్లేష్‌లు పేర్కొన్నారు. కాగా, తాము అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన కాంగ్రెస్ నాయకులు.. నేడు ఏర్పాటుకు పూనుకోవడం దారుణమని యాచారం మండల రైతులు ప్రభుత్వ విధానాలపై మండిపడుతున్నారు. ఫార్మాసిటీలో దిగ్గజ కంపెనీలైన రెడ్డీ ల్యాబ్స్, అరబిందో, హెటిరో, లారస్ తదితర కంపెనీలు ఇక్కడ ఏర్పాటుకు ముందుకు వచ్చాయని ఇటీవల మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించడం విడ్డూరంగా ఉందని రైతులు వాపోతున్నారు. నాడు ఫార్మాసిటీకి వ్యతిరేకమని చెప్పిన కాంగ్రెస్ నాయకులు నేడు మళ్లీ ఫార్మాసిటీ ఏర్పాటుకు ముందుకు రావడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫార్మాసిటీని రద్దుచేసి రైతుల భూములు వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఫార్మాసిటీ భూముల్లో ఆయా కంపెనీల ఏర్పాటు నేపథ్యంలో చదునుగా ఉన్న భూములను ఆనాటి కలెక్టర్ శశాంకతో పాటు టీఎస్ఐఐసీ బృందం తనిఖీ చేసింది. ఎంత లోతులో బండరాళ్లున్నాయి? కంపెనీల నుంచి వెలువడే వ్యర్థాలను నేరుగా భూమిలోకి పంపడానికి అనువుగా ఉందా? లేదా? అని తెలుసుకునేందుకు సర్వే చేశారు. ఇటీవల యాచారం మండలంలోని కుర్మిద్దలో కంపెనీల అధికారులు భూమిలోకి చాలా లోతుగా బోర్లు డ్రిల్‌చేసి నేలను తనిఖీ చేశారు. వీటన్నింటిని గమనించిన రైతులు ఫార్మాసిటీకి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం చేయడానికి సన్నద్ధమవుతున్నారు. కాగా, పలు విదేశాలకు చెందిన కంపెనీలతో టీహబ్ భాగస్వామ్య ఒప్పందం కుదిరినట్లు దిన పత్రికల్లో వార్తలు రావడంతో ఇక ఫార్మాసిటీ ఖాయమని మేడిపల్లి, నానక్‌నగర్ తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ నాయకులు ఫార్మాసిటీ ఏర్పాటును స్వాగతిస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

భూములు తీసుకుంటే ఆందోళన తప్పదు



ఫార్మాసిటీ రద్దుచేసి ఆదుకుంటామని ఎన్నికల ముందు చెప్పిన కాంగ్రెస్ నాయకులు నేడు మాట తప్పారు. ఫార్మాసిటీ రద్దు చేసి మా భూములను తిరిగి ఇచ్చేయాలి. ఒక వేళ ఫార్మాసిటీ ఏర్పాటుకు పూనుకుంటే పెద్దఎత్తున ఉద్యమం ప్రారంభిస్తాం. మమ్మల్ని కాంగ్రెస్ నాయకులు మోసం చేశారు.

- బైకని శ్రీనివాస్, రైతు, కుర్మిద్ధ

ఫార్మాసిటీ రద్దు చేసేదాకా పోరాడతాం



ఫార్మాసిటీ రద్దు చేసేదాకా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తాం. భూములు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు రైతులకు ఫోన్ చేసి బలవంత పెడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో భూసేకరణ చేయరాదు. రైతులనుంచి తీసుకున్న భూములను తిరిగి వారికే ఇచ్చేయాలి. పచ్చటి పంట పొలాల మధ్య విషతుల్యమైన ఫార్మాసిటీ వద్దని కోరుతున్నాం.

- కపుల నరస్వతి, పర్యావరణవేత్త

క్రైం కార్నర్

బైక్‌ను ఢీకొన్న కారు.. బాలుడు దుర్మరణం



చరణ్(ఫైల్)

యాచారం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి) : మరో 20 నిమిషాలలో ఇంటికెళ్లాల్సిన బాలుడిని ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో కానిరాని లోకాలకు వెళ్లిపోయాడు. ఈ ఘటన శనివారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ గేటు సమీపంలో జరిగింది. కొత్తపల్లికి చెందిన కొన్‌రెడ్డి చరణ్ (15) మాల్ నుంచి స్వగ్రామం కొత్తపల్లికి రావడానికి చింతపట్ల గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి బైక్‌పై బయలుదేరాడు. తమ్మలోనిగూడ గేటు వద్ద గల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు బైక్‌ను ఢీ కొట్టడంతో చరణ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. రవికి కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడడంతో అంబులెన్స్‌లో ఇబ్రహీంపట్నం ఆస్పత్రికి తరలించారు. బాలుడి మరణానికి కారకుడైన కారు డ్రైవర్ యాచారం పోలీసులకు లొంగిపోయారు. మృతుడు చరణ్‌కు తల్లిదండ్రులైన యాదగిరి, యాదమ్మలతో పాటు శివ, తేజ అనే ఇద్దరు తమ్ముళ్లున్నారు. కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో చరణ్ 9వ తరగతి చదువుతున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహారావు తెలిపారు. కాగా, తమకు న్యాయం చేయాలని మృతుడి బంధువులతో పాటు కొత్తపల్లి గ్రామస్తులు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. దాంతో ట్రాఫిక్ స్తంభించడంతో మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు. ఆందోళనకారులు ధర్నా విరమించారు.

మరో ఘటనలో ఇద్దరికి గాయాలు

కందుకూరు. నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై కందుకూరు గేటు సమీపంలో కారు బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఇద్దరు బాలురు గాయపడిన ఘటన శనివారం జరిగింది. ఆమనగల్లుకు చెందిన చింటు(15) జశ్వంత్(15)లు బైక్‌పై హైదరాబాద్‌కు బయటుదేరారు. ఈ క్రమంలో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై కందుకూరు గేటు సమీపంలో ఎదురుగా వస్తున్న కారు బైక్‌ను ఢీ కొట్టడంతో ఇద్దరూ గాయపడ్డారు. బైక్, కారు పాక్షికంగా దెబ్బతిన్నాయి. క్షతగాత్రులను కందుకూరు పోలీసులు హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భూ కబ్జాకు యత్నించిన వ్యక్తులపై కేసు

శంషాబాద్ రూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): భూకబ్జాకు యత్నించిన వ్యక్తులపై కేసు నమోదైన ఘటన శనివారం శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నరేందర్‌రెడ్డి కథనం మేరకు మండల పరిధిలోని మదన్‌పల్లి పాత తండాకు చెందిన మోహన్‌నాయక్ సర్వే నెం 50/29, 50/68, 50/20 లలో 2019లో 10.02 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. పీవన్ రోడ్డులో కొంతభూమి పొగా, ప్రస్తుతం 8.20 ఎకరాల భూమి ఉంది. శనివారం అదే గ్రామానికి చెందిన ఇక్బాల్‌సింగ్, రవీందర్, ఉమ్లా, లాలు, రాజు, లక్ష్మణ్, రాజేష్, శంకర్, రవి, పశురాం, బాబు, వెంకట్, బాసు, నాన్యా, నార్య, మెగావత్ నాన్య, హుకుంసింగ్, మెగావత్ లక్ష్మణ్, హీర్యా వీరందరు పొలంలో ఉన్న ఇద్దరు వ్యాచ్‌మెన్లను ఇక్కడి నుంచి వెళ్లిపోండి.. లేకుంటే చంపేస్తామని బెదరించారు. దాంతో పాటు అక్కడున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. పొలం కాంపౌండ్ వాల్‌కు దిస్ ల్యాండ్ బిలాంగ్స్ టూ కె.గామా, కె.చంద్ర, కె.శక్రు, దేవారాజ్, కె.రామ్‌చంద్ర అని రాసినట్లు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



తలకొండపల్లి: దేవునిపడకల్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో

షాబాద్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని సోలిపేట్, మద్దూర్, నాగర్‌కుంట, ముద్దెంగూడ, కేశవగూడ గ్రామాల్లో చేపట్టే సర్వేను ఎంపీడీవో అపర్ణ, ఎంపవో శ్రీనివాస్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ఆమనగల్లు : మండలంలోని 4594 కుటుంబాలను 49 బ్లాకులుగా విభజించి ప్రతీ 150 కుటుంబాలకు ఒకరి చొప్పున సర్వేకు ఎన్యుమరేటర్లను నియమించినట్లు ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. సర్వే నిర్వాహణపై ఎంపీడీవో సీతారామ్‌నగర్ తండాలో ప్రజలకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ లలిత శంకర్‌కొండ తండా, సామాయిపల్లి తండా, మేడిగడ్డ తండాలో పర్యటించారు. మున్సిపాలిటీ పరిధి 15 వార్డుల్లో కమిషనర్ వసంత ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించారు.

కడ్తాల్ : మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో సర్వేను కడ్తాలలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యనాయక్, కో-ఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబాలతో కలిసి ఎంపీడీవో సుజాత ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. కాగా, పలు గ్రామాల్లో తహసీల్దార్ ముంతాజ్ సర్వే తీరును పరిశీలించారు.

తలకొండపల్లి : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్వే ప్రారంభించారు. ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జున పర్యవేక్షణలో ఎన్యుమరేటర్లు కుటుంబాల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలు ఎన్యుమరేటర్లకు వివరాలు అందజేసి సర్వేకు సహకరించాలని వారు కోరారు.

కేశంపేట : మండలంలోని తూర్పు చౌలపల్లిలో సమగ్ర సర్వేను మండల ప్రత్యేకాధికారి రాజారత్నం పరిశీలించారు. ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి సంగెం, ఎక్లాస్‌ఖాన్‌పేట, సంతాపూరు, కొనాయపల్లి, కొత్తపేటలో వివరాల సేకరణను పరిశీలించారు. ఎంపీవో కిష్టయ్య, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు శమంత, దివ్యాసింగ్, ఎంఏవో శిరీష, పంచాయతీరాజ్ ఏఈ నర్సింగ్ ఉన్నారు.

యాచారం : కుటుంబ సర్వే పత్రాలపై దిద్దుళ్లుండకుండా చూసుకోవాలని డీఆర్‌డీవో శ్రీలత ఎన్యుమరేటర్లకు సూచించారు. చింతపట్లలో సర్వేను పరిశీలించారు. ఎన్యుమరేటర్లకు ఇబ్బంది ఉంటే అదనంగా నియమించడానికి ఎంపీడీవో చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వే నిర్వహించాలని తెలిపారు. ఎంపీడీవో నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట : ఎక్లాస్‌ఖాన్‌పేటలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి

షాద్‌నగర్‌లోనే సదరం క్యాంపు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు ఇబ్బంది పడకుండా షాద్‌నగర్‌లోనే సదరం క్యాంపును ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం అడ్వజరి కమిటీ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా సదరం క్యాంపు లేకపోవడంతో దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని గుర్తుచేశారు. ఇకముందు షాద్‌నగర్‌లోనే సదరం క్యాంపుని నిర్వహించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తూ సొంత ఆసుపత్రులపైననే దృష్టి పెడతామంటే సహించబోనన్నారు. ఆసుపత్రికి పేద, మధ్యతరగతివారు మాత్రమే ఎంతో ఆశ, భయం భయంతో వస్తారని, ఇక్కడే మంచి వైద్యం లభిస్తుందని, జబ్బు తగ్గుతుందన్న నమ్మకాన్ని కల్గించాలని, చిన్న చిన్న వాటికి ప్రైవేటుకు పంపరాదని శంకర్ కోరారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ కొందూటి నరేందర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి వీల్‌చైర్లు అందజేత

- కలెక్టర్ ఆదేశానుసారం సమకూర్చిన ఆర్డీవో
- ఫరూఖ్ నగర్ జడ్పీహెచ్ఎస్‌లో అపరిశుభ్రతపై అసహనం



వీల్‌చైర్లను అందజేస్తున్న ఆర్డీవో సరిత

షాద్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రిని షాద్‌నగర్ ఆర్డీవో సరిత శనివారం సందర్శించారు. శుక్రవారం ఆస్పత్రిలో సదుపాయాల లేమిని ప్రత్యక్షంగా చూసిన కలెక్టర్ సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోను ఆదేశించారు. ఈమేరకు ఆమె శనివారం ఆస్పత్రిని, ఫరూఖ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న మిడ్‌డే మీల్స్ వంటకాలు, పాఠశాలలో విద్యాబోధనను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. అపరిశుభ్ర వాతావరణంలో మధ్యాహ్న భోజనం వంటకాలపై ఆర్డీవో ఒకింత అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకన్నను ఫోన్ ద్వారా సంప్రదించి పాఠశాల ఆవరణను శుభ్రం చేయించారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎంకు సూచించారు. కాగా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి శుక్రవారం నాడు షాద్‌నగర్ పట్టణంలోని కమ్యూనిటీ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో చర్చించారు. ఆస్పత్రిలో వీల్‌చైర్ల కొరత ఉందని, వృద్ధులు, వికలాంగులకు ఆస్పత్రి రావడానికి సమస్య ఎదురవుతుందని కలెక్టర్‌కు వివరించగా.. ఆయన ఆర్డీవోకు ఆస్పత్రికి అవసరమైన వీల్‌చైర్‌లను అందించాలని, విద్య, వైద్యానికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఆర్డీవో 10 వీల్‌చైర్లను సూపరింటెండెంట్‌కు అందజేశారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న చైర్మన్ పెంటయ్యగౌడ్

చేవెళ్ల, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్ తెలిపారు. శనివారం మార్కెట్ యార్డు కార్యాలయంలో పాలకవర్గం మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు రైతుబజార్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, గేట్ ఏర్పాటుకు తీర్మానం చేసినట్లు తెలిపారు. మార్కెట్‌లో సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులు తీసుకువస్తానన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ బి.రాములు, డైరెక్టర్లు, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లండన్‌లో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



మంత్రి జూపల్లితో కలిసి కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు లండన్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. లండన్ పర్యటనకు వెళ్లిన కసిరెడ్డి నారాయణరెడ్డి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, అనిరుధ్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

తలకొండపల్లి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం గట్టిప్పలపల్లి గ్రామస్థులు పోరాటం ఉధృతం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. మండల కేంద్రంగా ప్రకటించే వరకూ పోరాటం కొనసాగిస్తామని జేఏసీ నాయకులు ప్రకటించారు. గ్రామంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 9వ రోజుకు చేరాయి. దీక్షలో జేఏసీ ఛైర్మన్ మొకురాల అశోక్‌గౌడ్, నాయకులు రమేశ్, మోత్య, శేష, హన్మంత్, రాంసింగ్, భాస్కర్, రాజు, కిశోర్, బాలు, అమర్ సింగ్, తదితరులు కూర్చున్నారు. జేఏసీ వైస్‌ఛైర్మన్ శరత్‌చంద్ర, నాయకులు పాల్గొన్నారు.



రిలే దీక్షలో జేఏసీ నాయకులు, తదితరులు

జీవన ప్రమాణాల పెంపే ప్రభుత్వ ధ్యేయం



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

కడ్తాల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రజల జీవన ప్రమాణాల పెంపే ధ్యేయంగా రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నట్లు డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కడ్తాల హమాలి సంఘం నూతన కార్యవర్గానికి శనివారం అంబేడ్కర్ విగ్రహం వద్ద సన్మాన అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం మండలాధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, ఉపాధ్యక్షులు కృష్ణయ్య, జనార్ధన్, జంగయ్య, కోశాధికారి వెంకటేశ్, సహాయ కార్యదర్శులు వెంకటేశ్, జంగయ్య, సలహాదారులు రమేశ్, మల్లేశ్, పెంటయ్య, లింగయ్య, కృష్ణయ్యలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులతో పాటు కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మండల కో-ఆప్షన్ మాజీ సభ్యుడు జహంగీర్‌బాబా, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, నాయకులు మంకి శ్రీను, భిక్షపతి, కృష్ణ, రవి, శ్రీకాంత్, రాజేశ్, రమేశ్, మహేశ్, సత్యం, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

- **చౌదరిగూడ** : చౌదరిగూడ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలసభ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. అనంతరం లయన్స్ క్లబ్ ఎవరెస్టు అబ్దుల్ కలాం ఫౌండేషన్ అందించిన క్రీడాసామగ్రిని విద్యార్థులకు అందజేశారు. తహసీల్దార్ జగదీశ్వర్, **లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జయకుమార్, అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ బుచ్చయ్య, జీహెచ్ఎం శంకర్‌దాస్, ఇజాజ్, శృతిలయ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్‌దాస్ తదితరులు** పాల్గొన్నారు.
- **షాబాద్** : హైతాబాద్‌లో 18న జరిగే బీరప్ప జాతరకు రావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను నగరంలోని ఆయన నివాసంలో కురుమ సంఘం నాయకులు కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు సదానందం, యాదయ్య,
- **తలకొండపల్లి** : మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం మృతదేహాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచ్ రమేశ్ యాదవ్, లక్ష్మీనారాయణ, అంజన్‌రెడ్డి, సత్యం రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, ఆంజనేయులు, శ్రీను, మహేశ్, తదితరులున్నారు. బాధిత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ వెంకటేశ్ రూ.5వేలు సమకూర్చగా నాయకులు రవికుమార్, శ్రీశైలం యాదవ్, ఆంజనేయులులు అందజేశారు.

ఘనంగా భీంభరత్ జన్మదిన వేడుకలు



భీంభరత్‌ను గజమాలతో సన్మానిస్తున్న మల్లేష్ తదితరులు

షాబాద్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ జన్మదిన వేడుకలు మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని ఆయన నివాసంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ మే రకు పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మద్దూరి మల్లేష్, సీనియర్ నాయకులు మాణిక్యంగౌడ్, బాస నర్సింహులు, భిక్షపతిగుప్తా, బాల్‌రా జ్, సత్యనారాయణ, యాదగిరి, బు చ్చయ్య, రమేష్, షాబాద్ మండల నాయకులు భీంభరత్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలుకప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

పథకాల ప్రచారంలో మీడియా కో-ఆర్డినేటర్లు

ప్రముఖ పాత్ర పోషించాలి : కేఎల్లార్



పాండురంగారెడ్డికి నియామకపత్రం ఇస్తున్న కేఎల్లార్

మహేశ్వరం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పథకాల ప్రచారంలో మీడియా కో-ఆర్డినేటర్లు ప్రముఖ పాత్ర పోషించాలని కేఎల్లార్ మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ మీడియా కో-ఆర్డినేటర్‌గా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు కప్పాటి పాండురంగారెడ్డిని నియమిస్తూ కేఎల్లార్ నియామక పత్రాన్ని శనివారం పాండురంగారెడ్డికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా సమర్థవంతంగా పని చేయగల సామర్థ్యం ఉన్న నాయకుడు పాండురంగారెడ్డి అని అన్నారు. కప్పాటి మాట్లాడుతూ కో-ఆర్డినేటర్ బాధ్య తలు అప్పజెప్పిన కేఎల్లార్‌తో పాటు నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. నాయకులు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, మురళీధర్‌రెడ్డి, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా హనుమాన్ పల్లకీ సేవ

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ మున్సిపాలిటీలోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామి పల్లకీ సేవ కనుల పండువగా నిర్వహించారు. ప్రధాన పూజారులు రఘుపతిరావు, రాఘవేంద్రచారిలు హనుమాన్‌కు పూజ చేసి పల్లకీ సేవ నిర్వహించారు.

ఘనంగా గోవిందరాజస్వామి కల్యాణం

తలకొండపల్లి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): వెల్జాలలోని గోవిందరాజ స్వామి కొండపై శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామి కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. నాగులపల్లి ముకుందరావు, రేణుక దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు శ్రీనివాసమూర్తి కల్యాణం జరిపించారు.



షాద్‌నగర్ అర్బన్ : పల్లకీ సేవలో పూజారులు, భక్తులు

11 కేంద్రాల్లో సీసీఐ పత్తి కొనుగోళ్లు

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 9(09-11-2024): షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) 11 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వ్యవసాయ మార్కెట్ ప్రత్యేకశ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. 8శాతంలోపు తేమ ఉన్న పత్తి క్వింటాలుకు రూ.7,521 మద్దతు ధరపై కొనుగోలు చేస్తుందన్నారు. తేమ శాతం పెరిగితే మద్దతు ధర తగ్గుతుందన్నారు. తేమ 12శాతానికి మించిన పత్తిని సీసీఐ కొనుగోలు చేయదని తెలిపారు. రైతులు నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని శ్రీనివాస్ కోరారు. పత్తిని తీసుకువచ్చే రైతులు తమ ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ బుక్, పట్టాదార్ పాసుబుక్ జిరాక్స్ కాపీలను తీసుకుని రావాలని కోరారు. షాద్‌నగర్ మార్కెట్ పరిధిలోని రాఘవేంద్ర కాటన్ కార్పొరేషన్ చిల్కమర్రి, దోడియా ఆగ్రో ఇండస్ట్రీస్-చిల్కమర్రి, గౌరవ్ ఇండస్ట్రీస్-సోలిపూర్, గాయత్రి కాటన్ జిన్నింగ్ మిల్-వేములనర్వ, తిరుమల ట్రేడింగ్ కంపెనీ-నందిగామా, హరిహర జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ప్రైవేట్ లిమిటెడ్-నందిగామా, తుల్జా భవాని కాటెక్స్-నందిగామా, వినాయక కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్-నందిగామా, తుల్జా భవాని కాటెక్స్-నందిగామా, వినాయక కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్-అంతిరెడ్డిగూడ రోడ్డు నందిగామా, శ్యాంకాటెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్-ఎలికట్ట, శ్రీనివాస కాటన్ ఇండస్ట్రీస్-వనంపల్లి, సూపర్ కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్-వనంపల్లి కాటన్ మిల్లుల్లో పత్తిని కొనుగోలు చేస్తారని తెలిపారు. రైతులు తమకు అందుబాటులో ఉన్న కేంద్రానికి నాణ్యమైన పత్తిని తీసుకునివెళ్లి, మద్దతు ధరను పొందాలని కోరారు.

వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

షాబాద్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంకంట్ల రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం చర్లగూడలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 350 మందికి పైగా పరీక్షలు నిర్వహించారు. మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి కృష్ణ, గ్రామస్థులు సత్యనారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డి, యాదయ్య, రాములు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.